కురవి: మండలకేంద్రం నుంచి మహాధర్నాకు బయలుదేరిన బీఆర్ఎస్ నాయకులు

డోర్నకల్: గొల్లచర్ల గ్రామం నుంచి మహబూబాబాద్‌లో నిర్వహిస్తున్న మహాధర్నాకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

దంతాలపల్లి: డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తో బీఆర్ఎస్ నాయకులు

లగచర్ల రైతులకు మద్దతుగా..

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో మహాధర్నా
- పెద్ద ఎత్తున తరలివెళ్లిన పార్టీ శ్రేణులు, రైతులు

లగచర్ల గిరిజన, దళిత, పేద రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వ దమనకాండకు నిరసనగా జిల్లాకేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారాకరామారావు సోమవారం నిర్వహించిన మహాధర్నా కు జిల్లా నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. లగచర్ల గిరిజన, దళిత, పేద రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

కురవి నుంచి..

కురవి: మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారకరామారావు తలపెట్టిన మహాధర్నాకు కురవి, సీరోలు మండలాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

కేసముద్రం నుంచి..

కేసముద్రం: జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తలపెట్టిన మహాధర్నాకు మండలం నుంచి మర్రి రంగారావు, రావుల శ్రీనాథ్‌రెడ్డి, నీలం దుర్గేశ్, రవీందర్‌గౌడ్, కమటం శ్రీనివాస్, కొండ్రెడ్డి రవీందర్‌రెడ్డి, రమేశ్, లింగాల పిచ్చయ్య, వీరూనాయక్, నరేశ్ తరలివెళ్లారు.

లగచర్ల గిరిజన రైతులకు న్యాయం చేయాలి

డోర్నకల్ : లగచర్ల గిరిజన రైతులకు న్యాయం చేయాలని పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి భిక్షంరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో జరిగిన మహాధర్నాకు డోర్నకల్, గొల్లచర్ల, చిల్కోడు, అందనాలపాడు, ముల్కలపల్లి తదితర గ్రామాల నుంచి భారీసంఖ్యలో రైతులు, నాయకులు తరలివెళ్లారు. కార్యక్రమంలో మహబూబాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కత్తెరశాల విద్యాసాగర్, మాజీ ఎంపీపీ బాలూనాయక్, కౌన్సిలర్ శరత్ బాబు, మాజీ సర్పంచ్‌లు సమ్మి రెడ్డి, అంగోత్ మోహన్, పాండూనాయక్, బాలాజీ, మాన్యపాట్ని, వెంకటేశ్వర్లు, వీరన్న పాల్గొన్నారు.

గూడూరు నుంచి..

గూడూరు: లగచర్ల ఘటనకు నిరసనగా జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాకు మండలం నుంచి పార్టీ శ్రేణులు వందలాదిగా తరలివెళ్లారు. మహాధర్నాకు మద్దతు పలికారు.

గార్ల నుంచి..

గార్ల: జిల్లా కేంద్రంలో కేటీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాకు సోమవారం బీఆర్ఎస్ నాయకులు పెద్దఎత్తున తరలివెళ్లారు. మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, నాయకులు శీలం శెట్టి రమేశ్, గాజుల గణేశ్, తోట కొండల్‌రావు, మీగడ శ్రీను, ఉమేశ్‌గౌడ్ తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

నెల్లికుదురు నుంచి..

నెల్లికుదురు : జిల్లాకేంద్రంలో కేటీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి సుమారుగా 1200మంది బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లినట్లు మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి తెలిపారు. గిరిజన, దళిత రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ వారికి అండగా ఉంటుందన్నారు.

నర్సింహులపేట నుంచి..

నర్సింహులపేట : జిల్లాకేంద్రంలో కేటీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాకు మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. మండల అధ్యక్షుడు మైదం దేవేందర్, జాటోత్ దేవేందర్, వెంకన్న, రమేశ్, జగదీశ్వర్, రామన్న, శ్రీశైలం, సురేశ్ తదితరులు తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

దంతాలపల్లి నుంచి..

దంతాలపల్లి : లగచర్ల బాధితులకు మద్దతుగా జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాకు మండలంలోని అని గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. తొలుత ఉగ్గంపల్లిలో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను కలిసి, అక్కడి నుంచి ర్యాలీగా మహబూబాబాద్‌కు చేరుకున్నారు.

చిన్నగూడూరు నుంచి..

చిన్నగూడూరు : జిల్లాకేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాకు మండల కేంద్రంతోపాటు ఉగ్గంపల్లి, జయ్యారం, పగిడిపల్లి, విస్సంపల్లి, గుండంరాజుపల్లి తదితర గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

గూడూరు నుంచి ధర్నాకు బయలుదేరిన బీఆర్ఎస్ శ్రేణులు

గార్ల నుంచి ధర్నాకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


నర్సింహులపేట: మానుకోటకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జి కోటేశ్వర్‌రావు

దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలి

జిల్లా ఇన్‌చార్జి కోటేశ్వరరావు

మహబూబాబాద్, నవంబర్25(నమస్తే తెలంగాణ): ఈ నెల 29న నిర్వహించే దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని జిల్లా ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కొండా బాల కోటేశ్వరరావు అన్నారు. సోమవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు కవిత క్యాంపు కార్యాలయంలో జిల్లా ముఖ్యనాయకులతో కలిసి నిర్వహించిన సమావేశంల ఆయన మాట్లాడారు. పార్టీ ఆదేశాల మేరకు ఈనెల 29న నిర్వహించే దీక్షా దివస్ కార్యక్రమానికి జిల్లాకు చెందిన ముఖ్యనాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, అంగోత్ బిందు, వైస్ చైర్మన్ వెంకన్న, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, భరత్ కుమార్‌రెడ్డి, ముత్యం వెంకన్నగౌడ్, ఎడ్ల వేణుమాదవ్, రవికుమార్, జెర్రిపోతుల వెంకన్నగౌడ్, ఫరీద్ పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌ను సవరించాలని వినతి

దంతాలపల్లి, నవంబర్ 25 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజేశ్వర్‌కు రైతు కూలీ సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. లేబర్ కోడ్స్, విద్యుత్ సవరణ బిల్లు 2022ను రద్దు చేసి, కార్మికుల కనీస వేతనం రూ.26వేలకు పెంచాలి కోరారు.ఈ కార్యక్రమంలో మోహన్, శ్రీనివాస్, వెంకన్న, లింగన్న పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

డోర్నకల్, నవంబర్ 25 : బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఉప్పెనపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం డోర్నకల్ తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల కార్యదర్శి పెంటిక వెంకట్రాములు, సీఐటీయూ మండల కార్యదర్శి దాసరి మల్లేశం, శ్రీనివాస్, వెంకన్న పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

నెల్లికుదురు, నవంబర్ 25 : మహిళను వేధిస్తున్న ఒకరిపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. మండల కేంద్రంలోని ఓ బేకరి షాపులో పని చేస్తున్న మహిళను కొంత కాలంగా రామన్నగూడెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వేధిస్తున్నాడు. సోమవారం బాధితురాలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఆ వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు సమాచారం.

గాలికుంటు నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

గూడూరు : పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ రాము, డాక్టర్ శ్రీనాథ్ రైతులకు సూచించారు. సోమవారం మండలంలోని మట్టివాడ గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ సంయుక్తంగా పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స, గాలికుంటు రాకుండా అవగాహన సదస్సును నిర్వహించారు. 108 పశువులకు వైద్య పరీక్షలు చేసి, మందులను రైతులకు అందజేశారు. కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ జహంగీర్, గోపాలమిత్రలు భాస్కర్, వెంకన్న, సురేశ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

డోర్నకల్ : రైల్వే కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సీఐటీయూ కృషి చేస్తుందని మండల కార్యదర్శి దాసరి మల్లేశం అన్నారు. సోమవారం డోర్నకల్ రైల్వేస్టేషన్‌లో కాంట్రాక్ట్ ఉద్యోగులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు, పని గంటలను తగ్గించేందుకు సీఐటీయూ పోరాటం చేస్తుందన్నారు. కార్మికుల వేతనాల పెంపునకు కృషి చేస్తుందని చెప్పారు.

ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలి

కొత్తగూడ, నవంబర్ 25 : బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలని అఖిల భారత రైతు కూలీ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు బూర్కా బుచ్చిరాములు, యుగేంధర్ అన్నారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో సంయుక్త కిస్తాన్ మోర్చా, జాయింట్ ప్లాట్‌ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్ పిలుపులో భాగంగా అఖిల భరత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్), భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టీయూ), అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపీకేఎస్) సంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంగాల పాపయ్య, శ్రీశైలం, గజ్జి సోమన్న, గుగ్లిళ్ల వెంకన్న, బండి కుమార్, సారయ్య, ముత్తయ్య, రాజు పాల్గొన్నారు.

రెండో విడుత గొర్రెలు పంపిణీ చేయాలి

నర్సింహులపేట, నవంబర్ 25 : దళారుల ప్రమేయం లేకుండా, నగదు బదిలీ ద్వారా రెండో విడుత గొర్రెలు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం నాయకులు నయా తహసీల్దార్ సంజీవకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. గొర్రెలు, మేకలకు ఇన్సూరెన్స్ చేయించాలన్నారు. రెండో విడుత గొర్రెల కోసం ప్రభుత్వానికి డీడీలు చెల్లించిన వారికి మిత్తి లేకుండా వారి పైసలు వారికి ఇచ్చి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పయ్యావుల మల్లయ్యతోపాటు సంఘం నాయకులు పాల్గొన్నారు.

సమాజానికి ఆదర్శంగా నిలవాలి

తొర్రూరు : విద్యార్థులు సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఎస్సై ఉపేందర్ అన్నారు. సోమవారం ఆయన మహాత్మా జ్యోతిరావుపూలే గురుకుల విద్యార్థులకు పొగాకు ఉత్పత్తులు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంజేపీ ప్రిన్సిపాల్ శంకర్, సైబర్ సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్లు సుగుణాకర్‌రాజ్, శంకర్, మీరజ్, ప్రియాంక పాల్గొన్నారు.

కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కేసముద్రం : ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ అన్నారు. సోమవారం ఆయన తాళ్లపూసపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ వెంకన్న పాల్గొన్నారు.

ఎల్‌హెచ్‌పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా నరేశ్

నరేశ్

బయ్యారం, నవంబర్ 25 : మండలంలోని బండ్లకుంగా గ్రామానికి చెందిన బాదావత్ నరేశ్ లంబాడా హక్కుల పోరాట సమితి ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం మండల అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. గిరిజనులకు చేసిన సేవలను గుర్తించిన స్టేట్ జనరల్ సెక్రటరీ తేజావాసునాయక్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా అదనపు బాధ్యతలను అప్పగించారు. తనకు పదవి రావడానికి కృషి చేసిన వాసునాయక్, జిల్లా అధ్యక్షుడు రమేశ్ నాయక్‌కు నరేశ్ కృతజ్ఞతలు తెలిపారు.


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి,

బాధిత కుటుంబానికి పరామర్శ

కురవి, నవంబర్ 25 : బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు గుగులోత్ రవినాయక్ తండ్రి ఈర్యానాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్ రవి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు తోట లాలయ్య, తుంగ బాలు, రఘురాం, శరత్, దీపక్‌గౌడ్, నరేశ్ ఉన్నారు.

సేవ చేయాలనే సంకల్పం గొప్పది..

తొర్రూరు : సేవ చేయాలనే సంకల్పం గొప్పదని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మారిపెళ్లి స్వాతీగోపి పుట్టిన రోజు సందర్భంగా మదర్ వలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రూ.25వేల విలువైన మోటర్ పంపుసెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ నారాయణ, అధ్యాపకులు నర్సయ్య, రామబ్రహ్మచారి, రాజేశ్, అలీ, రాజు పాల్గొన్నారు.

మరిపెడలో కేటీఆర్‌కు ఘన స్వాగతం

మరిపెడ కార్గిల్ సెంటర్‌లో

మరిపెడ, నవంబర్ 25 : మరిపెడ మున్సిపల్ కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. సోమవారం జిల్లాకేంద్రంలో తలపెట్టిన మహాధర్నాకు హైదరాబాద్ నుంచి బయలుదేరిన కేటీఆర్ మరిపెడ మీదుగా జిల్లా కేంద్రానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా మున్సిపల్ కేంద్రంలోని కార్గిల్ సెంటర్‌లో బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్‌కు స్వాగతం పలికారు. కేటీఆర్ రాకతో మరిపెడ పట్టణం జనసంద్రంగా మారింది. వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు.

తిరుగు ప్రయాణంలో తొర్రూరులో..

తొర్రూరు :మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావుకు తొర్రూరులో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, బీఆర్ఎస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. జిల్లాకేంద్రంలో మహాధర్నా ను విజయవంతంగా ముగించుకొని తిరిగి వెళ్తూ, మార్గమధ్యంలో తొర్రూరు పట్టణానికి చేరుకోగానే ఎర్రబెల్లి దయాకర్‌రావు ఘ న స్వాగతం పలికారు. ప్రజల అభివృద్ధికి కేటీఆర్ నాయక త్వం కీలకమని ఎర్రబెల్లి అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, ప్రదీప్‌రెడ్డి, కుర్ర శ్రీనివాస్, భూపతి, వెంకన్న, వినయ్ పాల్గొన్నారు.

పత్తిలోడు ఆటోబోల్తా

దంతాలపల్లి, నవంబర్ 25: పత్తిలోడుతో వెళ్తున్న ఆటో బోల్తా పడిన ఘటన మండలంలో సోమవారం జరిగింది. ఖమ్మం జిల్లా నుంచి పత్తిలోడుతో దంతాలపల్లి పత్తిమిల్లుకు వెళ్తున్న ట్రాలీఆటో పడమటిగూడెం స్టేజీ వద్ద గుంతను తప్పించబోయి రహదారిపై బోల్తా పడింది. డ్రైవర్ పాపరావు స్వల్ప గాయాలయ్యాయి. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా రోడ్డుపై పడిన ఆటోను ఎక్స్‌కవేటర్ సాయంతో పోలీసులు తొలగించారు.

దొంగల చేతివాటం

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 25 : జిల్లాకేంద్రంలో సోమవారం జరిగిన గిరిజన మహాధర్నాకు రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ధర్నా ప్రాంగణమంతా రైతులు, బీఆర్ఎస్ శ్రేణులతో సందడిగా ఉండగా, కొందరు దొంగలు తమ చేతివాటం ప్రదర్శించారు. గూడూరుకు చెందిన అజ్మీరా శోభన్ వెంట తెచ్చుకున్న రూ.2వేలు, నెల్లికుదురుకు చెందిన మాన్‌సింగ్ రూ.10 వేలు, అశోక్ రూ.7వేలు, ఇనుగుర్తికి చెందిన యాదగిరివి రూ.1700 చోరీ చేశారు. బాధితులంతా టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I **Shobha Rani E** W/o **Thotte Ravi** Resident of Balaji Nagar H.No- 25-11-286/2, Kazipet declare that I changed my name from **Shobha Rani E** to **Thotte Rani.**

NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకరించాలి: డీఈవో

కురవి, నవంబర్25:ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి శ్రీమంతులు సహకరించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి కోరారు. కురవి మండలం బలపాల ప్రాథమిక పాఠశాల అభివృద్ధి స్ఫూర్తి దాతల అభినందన సభ సోమవారం పాఠశాల ఆవరణలో హెచ్ఎం, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తేలుకుంట్ల సునీత అధ్యక్షతన నిర్వహించారు. పాఠశాల అభివృద్ధికి విరాళాలు అందించిన బలపాల పూర్వ విద్యార్థులు, శ్రేయోభిలాషులు దాదాపు 30 మందిని సన్మానించారు. అనంతరం డీఈవో మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధిలో పాలుపంచుకున్న శ్రేయోభిలాషులు, పూర్వ విద్యార్థుల దాతృత్వం ఎంతో గొప్పదన్నారు. 30 మందిని కో ఆర్డినేషన్ చేసిన హెచ్ఎం సునీతను అభినందించారు. పూర్వవిద్యార్థి కేశవరావు మాట్లాడుతూ.. తమ ఊరి బడికి మళ్లీ పూర్వవైభవం తీసుకురావాలని పూర్వ విద్యార్థు లు అందరితో చర్చించి, ముందుగా ప్రింటర్, కంప్యూటర్, మినీవాటర్ ప్లాంట్, అల్మారా, ఎల్ఈడీ టీవీ, ఫెన్సింగ్, స్కూల్ బ్యాగ్స్, టీ షర్ట్స్, విండోస్ గ్రిల్స్, 15 వైర్స్ అందించామన్నారు. సేకరించిన విరాళాలతో మిగతా పనులన్నీ పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బాలాజీ, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం జానయ్య, బలపాల ఉన్నత పాఠశాల హెచ్ఎం నరసింహారెడ్డి, క్లస్టర్ రిసోర్స్‌పర్సన్ ఉమారాణి, ఏఏపీసీ చైర్మన్ పద్మ, కురవి పీఎస్ హెచ్ఎం ఉప్పలయ్య, అమీనాపురం పీఎస్ హెచ్ఎం వీరస్వామి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కురవి: దాతలను సత్కరించిన నిర్వాహకులు

చేప పిల్లల పంపిణీ

ఇనుగుర్తి : మండల కేంద్రంలోని చెరువులతోపాటు కోమటిపల్లిలోని ఏడు చెరువుల్లో సోమవారం మత్స్యశాఖ మండల అధికారి వేణు ఆధ్వర్యంలో చేపపిల్లలను వదిలారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో క్రాంతి, జిల్లా మత్స్య కార్మిక సంఘం అడ్‌హక్ కమిటీ చైర్మన్ కొత్తూరి రమేశ్, మండల అధ్యక్షుడు మ ల్లం యాకయ్య, సొసైటీ అధ్యక్షుడు మాలి ముత్తయ్య, లింగా ల వీరయ్య, శంకరయ్య, వెంకన్న పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ పోటీలకు పీఎస్ఆర్ విద్యార్థులు

తొర్రూరు, నవంబర్ 25 : రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు మండలంలోని వెలికట్ట పీఎస్ఆర్ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు తెలిపారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 22న జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన అండర్-8, 10, 12 బాలబాలికల సబ్ జూనియర్ జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో విద్యార్థులు పాల్గొనగా, నలుగురు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. 6వ తరగతి విద్యార్థులు గుగులోత్ ప్రదీప్ 100 మీటర్లు, ధరావత్ ముక్తేశ్వరి 600 మీటర్లు, 7వ తరగతి విద్యార్థి చరణ్ షాట్‌పుట్, 5వ తరగతి విద్యార్థి రుషేంద్రనాథ్ జావెలిన్ త్రో పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. వీరు డిసెంబర్ 1న మంచిర్యాలలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు.

రుచికరమైన ఆహారం అందించాలి

మహబూబాబాబాద్ రూరల్, నవంబర్ 25 : జిల్లాలోని వసతి గృహ విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం ఆయన జమాండ్లపల్లి, ముత్యాల మ్మగూడెం ఆశ్రమ పాఠశాలల హాస్టళ్లను సందర్శించి మాట్లాడారు. విద్యార్థుల వ్యక్తిగత శుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పాఠ్యాంశాల్లో ఎలాంటి సందేహాలున్నా వెంటనే ఉపాధ్యాయులు నివృత్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్‌లు, ప్రత్యేక నోడల్ అధికారులు పాల్గొన్నారు.

ఉరేసుకొని యువతి ఆత్మహత్య

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 25 : ఉరేసుకొని యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పట్టణంలో సోమవారం జరిగింది. ఏఎస్ఐ కథనం వివరాల ప్రకారం.. పట్టణంలోని మీసాల శ్రీనివాస్, స్వరూపా రాణి దంపతుల కుమార్తె జ్యోత్స్న (23) హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ బ్యాంకులో పనిచేస్తున్నది. ఇల్లందుకు చెందిన రోహిత్ అనే వ్యక్తిని ప్రేమించింది. 3 నెలల క్రితం రోహిత్ అనారోగ్యంతో మృతి చెందడంతో జ్యోత్స్న మానసికంగా ఇబ్బందిపడుతున్నది. తీవ్ర మనస్తాపంతో సోమవారం ఉదయం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

లగచర్ల రైతులకు న్యాయం చేయాలి

కేటీఆర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సేవాలాల్ సేన రాష్ట్ర కో కన్వీనర్ వెంకన్న

మహబూబాబాద్ రూరల్ : లగచర్ల గిరిజన రైతులకు న్యాయం చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర కో కన్వీనర్ ధరావత్ వెంకన్న అన్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలో మహాధర్నాకు వచ్చిన కేటీఆర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన రైతుల జోలి కొస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ ధర్నాకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, వారి పక్షాన నిరంతరం పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోతీలాల్, నందూలాల్, రాంబాబు, సురేశ్ పాల్గొన్నారు.

28న ప్రజాపాలన విజయోత్సవం

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 25 : పట్టణంలోని గిరిజన భవనంలో ఈ నెల 28న ప్రజా పాలన విజయోత్సవాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలన ఏర్పడి ఏడాది కావొస్తున్న సందర్భంగా